

హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-చాగల్లు

రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలోని హెల్త్ అసిస్టెంట్లను తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ఎన్‌డిఎలోని మిగిలిన పార్టీలకు వినతిపత్రం అందించినట్టు హెల్త్ అసిస్టెంట్ డివి.రామకష్ణ తెలిపారు. హెల్త్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకొని ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. తమ బృందమంతా రాజధాని అమరావతిలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రజా దర్బారులో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కన్నీటి పర్యంతమై గోడు విన్నవించుకున్నట్టు తెలిపారు. ఉద్యోగాలు కోల్పోయిన హెల్త్ సెంటర్‌తో వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఫోన్లో మాట్లాడారని తెలిపారు. తక్షణమే వారికి తిరిగి ఉద్యోగాలు కల్పించాలని చెప్పారని, న్యాయపరమైన ఇబ్బందులు ఉంటే కొంత ఆలస్యం అవుతుందని తెలిపారు.

పింఛన్ల కోతకు రంగం సిద్ధం..?

- అభాగ్యులకు సామాజిక భద్రత దూరం
- అనర్హుల గుర్తింపు పేరుతో పూర్తయిన సర్వే
- లబ్ధిదారులలో మొదలైన ఆందోళన

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సామాజిక పింఛన్ల కోతలకు రంగం సిద్ధమైందా..? అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. అవ్వ, తాతలకు ఇచ్చే పింఛన్లు రూ.4,000 భారీగా ప్రకటనలు గుప్పించిన ప్రభుత్వం తాజాగా పింఛన్ల కోతకు తెర లేపింది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా అనర్హుల ఏరివేత పేరుతో వెరిఫికేషన్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో నిడదవోలులోని తాడిమళ్ల సచివాలయం-1లో వెరిఫికేషన్ జరిగింది. ఈ సర్వేలో 13 అంశాలను పరిశీలించిన బృందం ఉన్నతాధికారులకు నివేదికలను అందజేసింది. ఈ వెరిఫికేషన్‌లో పరిశీలించిన అంశాలు లబ్ధిదారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. జిల్లాలోని 19 మండలాల్లో ఇప్పటి వరకూ 2,43,160 మంది పింఛను లబ్ధిదారులు ఉన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర 15 కేటగిరీలతో పాటు మొత్తం కలిపి 18 రకాల పింఛన్లను అందజేస్తున్నారు.



సర్వే బృందం పరిశీలించిన అంశాలు

పింఛనుదారుల కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.10,000, పట్టణ ప్రాంతాల్లో రూ.12,000 పరిమితి అమలుపై ఆరా తీశారు. లబ్ధిదారుని కుటుంబానికి మూడెకరాల కంటే ఎక్కువ మాగాణి, పదెకరాల కంటే ఎక్కువగా మెట్ట భూమి అనే నిబంధనలతో పాటు కుటుంబంలో ఎవరైనా నాలుగు చక్రాల వాహనం కలిగి ఉంటే వారు ఇకపై పింఛన్లకు దూరం కానున్నారు. కుటుంబంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగి, పెన్షనర్ ఉన్నారా అని పరిశీలించారు. దీంతో పాటుగా విద్యుత్ వినియోగం నెలకు రూ.300 యూనిట్ల కంటే ఎక్కువగా ఉంటే పింఛనుకు కోత పడనుంది. కుటుంబంలో ఆదాయపు పన్ను ఎవరైనా చెల్లించినా పింఛను దూరం కానుంది. వికలాంగులకు సంబంధించి వైకల్యం పర్సంటేజీని ఆరా తీశారు. వితంతు, ఒంటరి మహిళలకు సంబంధించి పునర్వివాహం చేసుకున్నారా వంటి అంశాలను పరిశీలించారు. వెరిఫికేషన్ అనంతరం సదరు అధికారి అభిప్రాయాన్ని సైతం యాప్‌లో పొందుపరిచారు.

కొత్త పింఛన్ల కోసం ఎదురు చూపులు

గత ప్రభుత్వం ఏటా జనవరిలో కొత్త పింఛన్లు మంజూరు చేసేది. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులు తమకు జనవరి నుంచి కొత్త పింఛన్లు వస్తాయో.. రావో అన్న ఆందోళనలో ఉన్నారు. పెంచిన పింఛన్ మొత్తం అందుకుంటామో.. లేదోనని మధన పడుతున్నారు. గతంలో పింఛన్ కోసం ఆధార్, రైస్ కార్డు కాపీలతో పాటు ఆధార్ హిస్టరీ, కుల ధ్రువీకరణ, ఆదాయ పత్రాలను అందించేవారు. నూతనంగా వాటికి తోడు విద్యుత్ మీటరు బిల్లు, ఓటరు కార్డులు ఇవ్వాలంటూ స్థానిక అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు కోరుతున్నారు. అయితే పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి తమకు ఎటువంటి ఆదేశాలూ రాలేదని క్షేత్రస్థాయి సిబ్బంది చెబుతున్నారు.

డిసెంబర్ 31న రాత్రి అల్లర్లు సృష్టిస్తే చర్యలు

ప్రజాశక్తి-గోపాలపురం, చాగల్లు

డిసెంబర్ 31న అల్లర్లు సృష్టించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి డి.నరసింహ కిషోర్ హెచ్చరించారు. గురువారం గోపాలపురం పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, పేకాట, గుండాట వంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోపాలపురం మండలం దొండపూడి పంచాయతీ పరిధిలోని సాగిపాడు గ్రామంలో ఇటీవల చోరీ కేసులో త్వరితగతిన దొంగలను పట్టుకున్న సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. ఆయన వెంట దేవరపల్లి సిఐ బి.నాగేశ్వర్ నాయక్, ఎస్ఐ కర్రి సతీష్‌కుమార్, ఎస్క్మి వి.సుబ్రమణ్యం ఉన్నారు.



గోపాలపురంలో మాట్లాడుతున్న ఎస్‌పి డి.నరసింహకిషోర్

వార్షిక తనిఖీల్లో భాగంగా చాగల్లు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి నరసింహకిషోర్ గురువారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి ఉన్న ఇబ్బందులను గురించి ఆరా తీశారు. వారికున్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేయడం వల్లే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ బాగా తగ్గిందని తెలిపారు. రాబోయే సంక్రాంతి పండుగకు కోడిపందేలు, పేకాట గుండాలపై ఉక్కుపాదం మోపుతామని, బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే డ్రోన్లతో పరిశీలించి నేరాలను అరికడతామన్నారు. ఇటీవల ఆన్‌లైన్‌లో జరుగుతున్న నేరాలకు సంబంధించి ఎవరూ అత్యాశకు పోకుండా వారి బ్యాంక్ ఖాతాలను గోప్యంగా ఉంచుకోవాలని, ఏ విధమైన లింకులు ఓపెన్ చేసి మోసపోవద్దని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అలా ఆన్‌లైన్‌లో మోసపోతే వెంటనే 1930కు కాల్ చేసి అందులో కేసు నమోదు చేసుకోవాలని, దానివల్ల పోయిన సొమ్ము తిరిగి రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. చాగల్లు పోలీస్ స్టేషన్ అద్దె ఇంటిలో నడుపుతున్నందున దాని గురించి జిల్లా కలెక్టర్ వినతి పత్రం పంపించి త్వరలోనే ప్రభుత్వం నుండి పర్మినెంట్ స్థలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చాగల్లు ఎస్ఐ కె.నరేంద్ర, రూరల్ సిఐ ఎం.విజయబాబు, స్పెషల్ బ్రాంచ్ సిఐ అనసూరి శ్రీనివాస రావు సిబ్బంది పాల్గొన్నారు.

పూల సాగుతో రైతులకు అధిక లాభాలు

ప్రజాశక్తి-కడియం

పువ్వుల సాగు రైతులకు లాభాలు చేకూరుస్తుందని, అధికారులు సూచించిన కొన్ని మెలకువలతో ఏ కాలంలోనైనా పువ్వులు సాగు చేయవచ్చునని వేమగిరి పూల పరిశోధన ప్రాంతీయ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డివిఎస్ రాజు తెలిపారు. ఒడిషా రాష్ట్రం గంజాం నుండి వచ్చిన రైతులు వేమగిరి పువ్వుల పరిశోధన కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ రాజు మాట్లాడుతూ పూలసాగు ప్రాధాన్యత, పూల పంటలను ఆశించే తెగుళు, చీడపీడలు చేసే నష్టతీవ్రతను వాటిని నివారించే యాజమాన్య పద్ధతులను వివరించారు. పూల పంటల సాగులో ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటించడం, యాజమాన్య పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. ఫ్లోరికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త డాక్టర్ మాధవన్ మాట్లాడుతూ పూల మొక్కలకు వచ్చే తెగుళ్ల గురించి వాటి నివారణ చర్యలను వివరించారు. పూల సాగులో అనుసరించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. అనంతరం ఎక్కువ దిగుబడి, ఆకర్షించే మొక్కల తయారీ కేంద్రాలైన కడియపులంక శివాంజనేయ నర్సరీని సందర్శించి నర్సరీల్లో ఉండే వివిధ రకాల మొక్కలు గురించి నర్సరీ అధినేత మల్లు పోలరాజు కడియం మండలం ఉద్యాన అధికారి డి.సుధీర్ కుమార్, కడియం నర్సరీల ప్రాముఖ్యత, నైపుణ్యత నర్సరీలు ఈ ప్రాంతంలో ఏ విధంగా అభివృద్ధి చెందాయనే విషయాలను క్లుప్తంగా వివరించారు. శ్రీసత్యనారాయణ నర్సరీ, గంగుమళ్ల సత్యనారాయణ నర్సరీని సందర్శించారు. అక్కడ నర్సరీలో ప్రయోగాత్మకంగా తయారయ్యే మొక్కలు, వాటి ప్రాముఖ్యతల గురించి నర్సరీ అధినేత గంగుమళ్ల సత్యనారాయణ, తాతాజీ, ఉద్యాన అధికారి సుధీర్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ రైతులు, మండల ఉద్యాన సిబ్బంది, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.



కడియం పూల పరిశోధన కేంద్రంలో ఒడిషా రైతులు

విద్యార్థికి ప్రతిభా పురస్కారం అందజేత

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రతి విద్యార్థీ చిన్నతనం నుండి పోటీతత్వంతో చదువు కొనసాగిస్తూ అత్యుత్తమ మార్కులు ప్రతిభా పురస్కారాలు అందుకోవాలని పాస్టర్ డి.సుధీర్‌బాబు అన్నారు. మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన ప్రత్తిపాటి నిస్సి సాగర్ ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 577 మార్కులు సాధించడంతో అదే గ్రామానికి చెందిన డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కమార్ గురువారం గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో విద్యార్థికి పాస్టర్ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గత పుష్కరకాలంగా తన తల్లిదండ్రుల పేరుతో ఈ పురస్కారాలు అందజేస్తున్నట్టు తెలిపారు. గ్రామంలోని ఎపిఫానియా లూథరన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో జరిగిన ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉపాధ్యాయుడు దున్నా దుర్గారావు, జి.పాల్ రాజు, పి.పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.



కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులు

కరాటేలో విద్యార్థులకు పతకాల పంట

ప్రజాశక్తి-కడియం

జపాన్ షోటోకాన్ ఆధ్వర్యంలో కాకినాడ ఇంద్రపాలెం స్టేడియంలో జరిగిన నేషనల్ కరాటే పోటీల్లో కడియం మండలం విద్యార్థులు పలు విభాగాల్లో మంచి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు కరాటే మాస్టారు కె.జానకి రాముడు తెలిపారు. వీరిలో బంగారు 12, వెండి15, కాంస్య పతకాలు 8 సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను పలువురు అభినందించారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ వివివిఎస్.రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అధ్యక్షురాలు పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి సభ్యులందరూ, అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ ఛార్జీలపై వైసిపి పోరుబాట

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

కూటమి ప్రభుత్వం ఏర్పడి 6 నెలల కాలంగా పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా శుక్రవారం వైసిపి పోరుబాట నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. గురువారం మార్గాని ఎస్టేట్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సామాన్య మధ్యతరగతి వ్యాపారులు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీపావళి క్రిస్మస్ న్యూ ఇయర్ సంక్రాంతి పండుగ వస్తున్న ప్రజలలోను వ్యాపారంలోని సంతోషం లేదన్నారు. మంచి చేస్తారని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే పలు ఇబ్బందులు సష్టిస్తున్నారని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చిన చంద్రబాబు రూ.వేల కోట్ల కరెంటు బిల్లులు బాదుతున్నారని విమర్శించారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయాల వద్ద ప్రజల తరఫున నిరసన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు.

వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ, మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్ పిలుపు మేరకు ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు రూపాయి కూడా పెంచబోమని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.15 వేల కోట్లకు పైగా భారాన్ని మోపారన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 7 నియోజకవర్గాలలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని పార్టీకి సంబంధించిన శ్రేణులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, నందెపు శ్రీనివాస్, అడపా అనిల్, ఇసుకపల్లి శ్రీనివాస్, మేడబోయిన సునీల్ కుమార్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ, రాజా

నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

పలుచోట్ల శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం లాలాచెరువు సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతుల కోసం నిమిత్తం శుక్రవారం గాంధీపురం-4 ఫీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారి నక్కపల్లి శామ్యూల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకూ నారాయణపురం, రెవెన్యూ కాలనీ, శ్రీకష్ణ నగర్, గాయత్రీ నగర్, పోస్టల్ కాలనీ, లాలాచెరువు జంక్షన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలపారు. విద్యుత్ వినియోగదారులు అందరూ ఈ అసౌకర్యాన్ని గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

దేవరపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో టౌన్ ఫీడర్ నూతన 11 కెవి ఫీడర్ ఆర్‌డిఎస్ వర్క్ నిమిత్తం ఉదయం 07.00 గంటల నుండి మధ్యాహ్నం 02.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ అప్పారావు తెలిపారు. దేవరపల్లి టౌన్ ఫీడర్ పరిధిలోని గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గోపాలపురం నేడు గోపాలపురం సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు గోపాలపురం విద్యుత్ శాఖ ఎఇ డి.శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిడదవోలు ఎన్.నారాయణ అప్పారావు ఆదేశాల మేరకు గోపాలపురం సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కెవి ఇండస్ట్రియల్ ఫీడర్ ట్రీ కటింగ్, ఆర్‌డిఎస్ వర్క్ నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు గోపాలపురం సబ్ స్టేషన్ పరిధిలోని భీమోలు, గుడ్డిగూడెం, నందిగూడెం, గోపాలపురం గ్రామాల పరిధిలో ఇండస్ట్రియల్ ఫీడర్ మీద ఉన్న వినియోగదారుల విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. కావున ఇండస్ట్రియల్ నియోగదారులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉండ్రాజవరం ఆర్‌డిఎస్ఎస్ పనులలో భాగంగా వ్యవసాయ బోర్లకు ప్రత్యేక 11 కెవి ఫీడర్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు మోర్త సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి, వేలివెన్ను ఫీడర్, 11 కెవి చిలకపాడు ఫీడర్, విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తామని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. కావున వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

గౌతమి సూపర్ బజార్ స్థలంపై అవాస్తవాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

స్థానిక దేవీచౌక్ సమీపంలోని గౌతమి సూపర్ బజార్ స్థల లీజు విషయంలో అధికార టిడిపి నేతలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వైసిపి నేత వడ్డి మల్లిఖార్జున ప్రసాద్ సూచించారు. మోరంపూడిలోని తన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌పై ఏదోరకంగా బురద చల్లాలని చూడడడం, వ్యక్తిత్వం హననం చేస్తూ కరపత్రాలు వేయడం సరికాదన్నారు. గౌతమి సూపర్ బజార్ స్థలం లీజులో భరత్ రామ్‌కు రూ.5 కోట్లు ముట్టజెప్పినట్లు, పెద్ద స్కామ్ జరిగినట్లు సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు ఆరోపించడం సరికాదన్నారు. సహకార శాఖ పరిధిలోని సూపర్ బజార్‌కు ప్రసాదుల హరనాథ్ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఖాళీ స్థలాన్ని లీజుకు ఇస్తే కొంత ఆదాయం సంస్థకు వస్తుందని కమిటీ నిర్ణయించి, టెండర్లు పిలిచారని తెలిపారు. ఎక్కువ కోట్ చేసిన వ్యక్తి నుంచి రూ.5 లక్షలు నాన్ రిఫండబుల్ డిపాజిట్‌గా తీసుకుని, నెలకు రూ.52 వేలకు లీజుకు ఇచ్చారని ఆయన తెలిపారు. అక్కడ బోరు వేయడానికి లీజుదారు ప్రయత్నిస్తే, టిడిపి అడ్డుకోవడమే కాక, మార్గాని భరత్‌కు రూ.ఐదు కోట్లు ఇచ్చారని, టిడిపి వాళ్లకు కూడా రూ.40 లక్షలు ఇవ్వజూపారని ప్రచారం చేశారని తెలిపారు. మార్కెట్ విలువ ప్రకారమే ఆ స్థలం రూ.మూడు కోట్ల 70 లక్షలు మాత్రమే విలువ చేస్తుందని, అయితే రూ.ఐదు కోట్లు లంచం తీసుకున్నారని ఆరోపించడంలో వాస్తవం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే దేవీచౌక్‌లో చాలామంది వ్యాపారాలు సాగక భారంగా నెట్టుకొస్తున్నారని, అలాంటపుడు రూ.ఐదు కోట్లు లంచం ఇచ్చేసి, నెలకు రూ.52 వేలు అద్దె కట్టేసి, ఎలా వ్యాపారం చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిత్వ హననం చేయడం, భరత్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూడటం తగదని ఆయన హితవు పలికారు.

కంపోస్ట్ ఎరువు తయారీకి చర్యలు చేపట్టాలి


ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని గ్రామాల్లో నిర్మించిన వర్మి కంపోస్ట్ యూనిట్‌లలో ఎరువు తయారు చేయాలని, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ తగిన చర్యలు తీసుకోవాలని శానిటరీ మండల కో ఆర్డినేటర్ కత్తుల ప్రకాష్ సూచించారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. పారిశుధ్య కార్మికులు ఇంటింటికీ వెళ్లి సేకరించి తీసుకు వస్తున్న చెత్తను తడి పొడి చెత్తలుగా వేరు చేసి, పొడి చెత్తను విక్రయించాలని, తడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ పిట్‌ల ద్వారా కంపోస్ట్ తయారు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ చెత్త నుండి సంపద తయారు చేసేందుకు నిర్మించిన యూనిట్‌లు నిరుపయోగం కాకుండా గ్రామ సర్పంచులు, కార్యదర్శుల సమన్వయంతో కృషి చేసి, గ్రామాలలో సంపద సష్టించాలన్నారు. కాలుష్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.



దమ్మెన్నులో కంపోస్టు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రకాష్

కార్టూ'నిజం'



వంగవీటి మోహన రంగాకు ఘన నివాళి

వంగవీటి మోహనరంగాకు ఆయన వర్థంతి సందర్భంగా పలువురు గురువారం ఘనంగా నివాళి అర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం ధవళేశ్వరంలోని స్థానిక గరల్స్ హైస్కూల్ సెంటర్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి రాధా రంగా మిత్రమండలి సభ్యుడు, మాజీ ఉప సర్పంచ్ మెండ సత్తులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాపు జెఎసి చైర్మన్ జెటి.రామారావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాధనాల శివ, మెండ రాజేష్, శ్రీరంగం బాలరాజు, ఆళ్ల ఆనందరావు, ముత్యాల పోసికుమార్, ముద్దాల అను, మేక సత్యనారాయణ, గరగ శ్రీను, యడ్ల వెంకటేష్, మరిస సూర్యప్రకాష్, వడ్లమూడి కుమార్ పాల్గొన్నారు.

రాజానగరం మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా స్థానిక ట్రైనింగ్ కళాశాల వద్ద రాధా రంగా మిత్రమండలి గౌరవాధ్యక్షుడు వడ్డి మురళీ ఆధ్వర్యంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జనసేన సిటీ ఇన్‌చార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, వైసిపి మాజీ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, గౌరిశెట్టి రమణ, దేశిరెడ్డి బలరామనాయుడు, వక్కపాటి మురళి, గెడ్డం రమణ, ఇసుకపల్లి శ్రీనివాస్, మద్దాల రవి, అడపా అనిల్, వైసిపి, రాయుడు బాబ్జీ, ఆకుల సతీష్, విన్నవాసు, అల్లాటి రాజు, వైవిడి ప్రసాద్, నల్లంశెట్టి వీరబాబు, మొండ్రు ప్రసాద్, భద్రరావు, గుణ్ణం శ్యామ్, ప్రసాద్, బుల్లి పాల్గొన్నారు.

నల్లజర్ల అనంతపల్లిలో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణలో ముద్రగడ పద్మనాభం కుమార్తె బార్లమూడి క్రాంతి పాల్గొని మాట్లాడారు. జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్నీడి కిశోర్ కుమార్, చిట్లా వెంకటేశ్వరరావు, రంగు పవన్, చిలుకూరి శ్రీరామ్, దూళ్ల వెంకన్న, నరుకుర్తి నాగు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం మండలంలోని పలు గ్రామాల్లో వంగవీటి మోహన రంగాకు ఘనంగా నివాళులర్పించారు. చివటంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలు, సొసైటీల వద్ద, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి మునిరాజు, అబ్బిరెడ్డి శివ, గంటిన చిన వెంకన్న, కూనపరెడ్డి అంజి, కూనపరెడ్డి ప్రసాద్, యేసులంక సత్యనారాయణ, కర్రి జగపతి, పంజా శ్రీను, మొగమాట్ల కుమారస్వామి పాల్గొన్నారు. తాడిపర్రులో శివాలయం సెంటర్ వద్ద, రంగా విగ్రహానికి గ్రామ కాపు యువకులు పూలమాలలు వేసి, నివాళులర్పించి, నినాదాలు చేశారు.

కడియం జేగురుపాడులో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ మాట్లాడారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన నాయకుడు రంగా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగా యువసేన సభ్యులు ఎంపిటిసి సభ్యులు ఆకుల సుధాకర్, నాగిరెడ్డి వీర శివాజీ, పుట్టా బుజ్జి, నాగిరెడ్డి మోహన్, నాయకులు పాలపర్తి ప్రకాష్, సత్తి హరిబాబు, ఆకుల మూలయ్య, మాన్యం మోహన్, పళ్ల దుర్గారావు, ఆకుల నాగరాజు, చంద్రగిరి శివ తదితరులు పాల్గొన్నారు. వీరవరంలో రంగా విగ్రహం ఏర్పాటు చేశారు. అదే ప్రదేశంలో మినీ పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు జారుడు బల్లలు, ఉయ్యాల బల్లలు ఏర్పాటు చేశారు. వాటిని గ్రామ సర్పంచ్ బత్తుల నళిని రాము, జనసేన నాయకులు ఆదిమూలం సాయిబాబా, ఆదిమూలం పెద్దబ్బులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వట్టికూటి బాబులు, కేదారి శ్రీనివాస్, మానే బాబీ, కొవ్వుల నానీ, లంక చిన్న, కొత్తపల్లి దుర్గయ్య, ఆకుల రాకేష్ పాల్గొన్నారు.



నల్లజర్లలో రంగా విగ్రహావిష్కరణలో పాల్గొన్న ముద్రగడ కుమార్తె క్రాంతి

దేవరపల్లి మండలంలో దేవరపల్లి, యర్నగూడెంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాట్నం గణేష్, నరహరిశెట్టి సుధాకర్, బళ్ల సత్యనారాయణ, తిరుమలశెట్టి సీతారామరాజు, వర్ధినీడి నరేంద్ర పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని వేళంగి నుంచి పెద్దమలాపురం వెళ్ళే రహదారి మధ్యలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పెద మల్లాపురం గిరిజన గ్రామానికి చెందిన బోడోజు వెంకటరమణ (18), బలుం సుబ్రహ్మణ్యం (24) బుధవారం రాత్రి 7.50 గంటలకు బైక్ పై వేళంగి నుంచి పెదమల్లాపురం గ్రామానికి వెళ్ళేందుకు బయలుదేరారు. బైక్‌ను మితిమీరిన వేగంతో నడపడంతో బైక్ అదుపు తప్పి వేళంగి నుంచి పెదమల్లాపురం వెళ్ళే రహదారి మధ్యలో రోడ్డు ప్రక్కనే గల భారీ వృక్షాన్ని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ఇరువురు యువకులకు తల వెనుక భాగంలో బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు కేఉ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అన్నవరం ఎస్ఐ శ్రీహరిబాబు తెలిపారు. శవ పంచనామా నిమిత్తం మృతదేహాలను ప్రత్తిపాడు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు

10 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఒడిసా నుంచి కర్ణాటక రాష్ట్రానికి వాహనంలో తరలిస్తున్న 10 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం డిఎస్‌పి శ్రీహరిరాజు వెల్లడించారు. బెంగళూరుకు చెందిన నయజ్ పాషా అతని భార్యతో కలిసి స్కోడా కార్లో ఒరిస్సా నుంచి 10.280 కిలోల గంజాయి తీసుకుని బెంగళూరుకి వెళుతున్నాడు. మండలంలోని ఎర్రవరం జాతీయ రహదారిపై సిపిఎఫ్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో నయజ్ భార్యను కారులోని ఉంచి కొడుతుండగా ప్రజలు గుమ్ముగూడి వారి మాటల్లో ఆంతర్యం గ్రహించి కారులో గంజాయి ఉందని తెలుసుకుని ఏలేశ్వరం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ ఎన్.రామలింగేశ్వర రావు సిబ్బందితో చేరుకుని గంజాయితోపాటు రూ.65 వేల నగదు, కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ప్రత్తిపాడు సిఐ బి.సూర్యఅప్పారావు, ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

30 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - గండేపల్లి

సారాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతని నుంచి 30 లీటర్ల సారాను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలను ఎక్సైజ్ సిఐ అర్జునరావు మీడియాకు వెల్లడించారు. సారా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో మండలంలోని నీలాద్రీరావుపేట గ్రామ రహదారిలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి ద్విచక్రవాహనంపై సారాను తరలిస్తున్నట్లు గుర్తించి అరెస్టు చేశామన్నారు. 30 లీటర్ల సారాతోపాటు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

33 మంది బైండోవర్

ప్రజాశక్తి - గండేపల్లి

జగ్గంపేట సర్కిల్ పరిధిలో పాత కేసులు ఉన్న మొత్తం 33 మందిని బైండవర్ కేసులు నమోదు చేసి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కిర్లంపూడిలో 11 మంది, జగ్గంపేటలో 8 మంది, గండేపల్లిలో 12 మంది మొత్తం 31 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎవరైనా ఎటువంటి జూద క్రీడలకు పాల్పడిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

గాయపడిన యువకుని మృతి

ప్రజాశక్తి - మండపేట

ద్వారపూడి ఫ్లైఓవర్‌పై జరిగిన ప్రమాదంలో గాయాల పాలైన శవరం గ్రామానికి చెందిన గానుగుల ప్రేమ్‌కుమార్(16) రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి మృతి చెందాడు. గురువారం ఉదయం కేశవరం నుంచి ద్వారపూడి వస్త్రాలు కొనుగోలుకు మోటార్‌సైకిల్‌పై వచ్చాడు. ద్వారపూడి ఫ్లై ఓవర్ వద్ద మోటార్ సైకిల్ అదుపు తప్పి పడిపోయింది. దీంతో తలకు తీవ్ర గాయం కాగా అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. అతనికి రాజమహేంద్రవరం తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడనీ స్థానికులు చెప్పారు. మండపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - పి.గన్నవరం

గంటి పెదపూడి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ ప్రమాదంలో ముగ్గురుకు గాయాలయ్యాయి. వివరాలు ఇవి.. రోడ్డుపై ప్రయాణిస్తున్న ఆటోకు కుక్కలు అడ్డు రావడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికులకు ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతుడు కొంకాపల్లికి చెందిన సవరపు పల్లయ్య (60)గా గుర్తించారు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను 108లో పి.గన్నవరం ఆసుపత్రికి తరలించారు.

పంట కాలువలో పడి బాలుని మృతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఇంటి పక్కన ప్రవహిస్తున్న పంట కాలువలో పడి నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బల్లిపాడులో గురువారం చోటు చేసుకుంది. తాళ్లపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అలపాకల అద్విత్ కుమార్ (4) ఆడుకుంటూ ఇంటి పక్కన ప్రవహిస్తున్న వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకానికి చెందిన పంట కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందాడు. బాలుని మేనమామ పాండురంగారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. సంఘటనా ప్రదేశాన్ని రెవెన్యూ పోలీస్ అధికారులు పరిశీలించారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం.. మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కాయల సునీత కు అదే గ్రామానికి చెందిన కాయలు అనిల్ కుమార్‌తో 2021లో వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. అనిల్ కుమార్ మద్యానికి బానిసై భార్య సునీతను అదనపు కట్నం తేవాలంటూ వేధిస్తున్నాడు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.రాము తెలిపారు.

యానాం వార్తలు



వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ శ్రీనివాస్ అశోక్

ఎంఎల్ఎ అశోక్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫెర్రీరోడ్డులో గాజుల ఫంక్షన్ హాల్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంఎల్ఎ పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కేండిల్ లైట్ సర్వీస్, క్రిస్మస్ కేక్ కటింగ్, చిన్నారుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ వేడుకలో సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బిహెచ్‌వి.మూర్తిరాజు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

పర్యావరణ పరిరక్షణ అందరి కర్తవ్యం

ప్రజాశక్తి - యానాం

పర్యావరణ పరిరక్షణ అందరి కర్తవ్యం కావాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ .కెవివి.సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రోగ్రామ్ ఆఫీసర్ జయ వీరణ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు 3వ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ అందరి కర్తవ్యం కావాలని, దానికి మొదట విద్యార్థులు పట్టుదలతో పనిచేసి మంచి పర్యావరణాన్ని భావితరాలకు అందించాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో దాట్ల దేవదానం రాజు, దంగేటి త్రిమూర్తులు, ఎన్‌వి.రమణ, కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రధానాచార్యులు వివిఎల్‌పి.రాజు పాల్గొన్నారు.

బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి - యానాం

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్ మీట్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, సైక్లింగ్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ యువతలో క్రీడా స్పూర్తి పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. విజేతలుకు ఐటిఐ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ చేతులమీదుగా బహుమతులు, ప్రశంస పాత్రలను అందచేశారు. ఈ కార్యక్రమంలో అనంద్, నారాయణరావు, మన్నే కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

తడిసిన వరి పనల పరిశీలన

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - కోటనందూరు

వర్షాలకు తడిసిన వరి పనలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. బుధవారం ప్రజాశక్తిలో వచ్చిన 'తడిసిపోతున్న వరి పనలు' కథనంపై వ్యవసాయ అధికారులు స్పందించారు. గురువారం మండలంలోని కాకరపల్లి గ్రామంలో పర్యటించి తడిసిపోయిన వరి పనలను తుని వ్యవసాయ శాఖ ఎడి ఎ.బుల్లిబాబు, పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాసు, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.చంద్రశేఖర్ పరిశీలించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు నివేదిక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పిఠాపురం

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ జి.శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక ఉప్పాడ రోడ్ వినాయకుడి గుడి వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ సైబర్ నేరాలకు సంబంధించిన విషయాలను ప్రజలకు వివరించారు. సోషల్ మీడియాలో మనకు తెలియని లింక్స్‌పై క్లిక్ చేసి సైబర్ నేరస్తుల వలలో పడవద్దన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది ఎక్కడా చట్టంలో లేదన్నారు. మనకు తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మణికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి - రౌతులపూడి

రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆర్‌డిఓ శ్రీరమణి ఆదేశించారు. గురువారం మండలంలోని ఎస్.అగ్రహారంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని పోతులూరు గ్రామంలో అనారోగ్యంతో ఉన్న చిన్నం నాగార్జున కుటుంబాన్ని గురువారం ఎంఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్, వైసిపి నాయకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు పరామర్శించారు. నాగార్జునకు ఎంఎంఆర్ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయాన్ని అందించారు. పేదలకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఎంఎంఆర్ ట్రస్ట్ ప్రారంభించామని, త్వరలోనే మరిన్ని సేవా కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తామని ముదునూరి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండి రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ పంచాది రామ్మూర్తి, సత్తిబాబు, బాబురావు, కృష్ణార్జున, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిరంతర సాధనతో విజయం తథ్యం

ప్రజాశక్తి - కాకినాడ



క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న రంగబాబు

గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకోవాలని రంగ స్పోర్ట్స్ అధినేత, బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారుడు టి.రంగబాబు అన్నారు. గురువారం స్థానిక శాంతినగర్‌లో శ్రీ అగస్త్య విశ్వక్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఓటమి చెందినా నిరంతర ప్రయత్నం, సాధనతో పరిశ్రమిస్తే అది విజయంగా మారుతుందన్నారు. ఓటమి తర్వాత గెలవడానికి ప్రయత్నించడమే జీవితమన్నారు. విద్యలో రాణిస్తూ ఐఐటిలోను, నీట్‌లోను ర్యాంకులు సాధిస్తున్న శ్రీ అగస్త్య విద్యార్థులు ఒక ప్రక్క కాంపిటేటివ్ పరీక్షలకు నిరంతరం తరగతి గదిలో పరిశ్రమిస్తూనే కొద్దిసేపు ఈ క్రీడా ప్రాంగణంలో ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందడానికి వీలవుతుందని అన్నారు. శ్రీ అగస్త్య విద్యా సంస్థల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అటు అత్యుత్తమ రీతిలో నిపుణులైన ఫ్యాకల్టీతో విద్యాబోధన చేస్తూనే, మరో ప్రక్క విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. బాక్స్ క్రికెట్ స్టేడియం తరహాలో నిర్మించిన ఈ ప్రాంగణంలో క్రికెట్‌తోపాటు ఇతర క్రీడలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో పాటు వారికి బోధించే అధ్యాపకులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారి మధ్య గురు శిష్య బంధం సానుకూలమైన రీతిలో ఉండేందుకు తమ విద్యాసంస్థలు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, పిఇటిలు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మస్కట్ నుంచి స్వగృహానికి మహిళ

ప్రజాశక్తి - తాళ్లరేవు

బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకుని మస్కట్‌కు వెళ్లిన ఒక మహిళ మంత్రి నారా లోకేష్ సహకారంతో తిరిగి తన స్వగృహానికి చేరుకుంది. మండలంలోని పోలేకుర్రు పంచాయతీ తూర్పు పేటకు చెందిన వాసంశెట్టి పద్మ ఈ ఏడాది ఏప్రిల్‌లో ఒక ఏజెంట్ ద్వారా పని కోసం మస్కట్ వెళ్ళింది. అక్కడకు వెళ్లి 7 నెలలు అయినా ఆమెకు పని ఇవ్వలేదు. జీతం లేదు. దిక్కుతోచని స్థితిలో ఆమె అల్లాడిపోయింది. వెళ్లిపోతానంటే రూ.2 లక్షలు కట్టి వెళ్ళమన్నారు. 4 రోజుల పాటు జైల్లో పెట్టారు. దీంతో మహిళ పోలేకురు టిడిపి నాయకులకు ఫోన్ ద్వారా తన ఆవేదన వెలి బుచ్చింది. దీంతో టిడిపి నాయకుడు జక్కల ప్రసాద్‌బాబు తనయుడు జక్కల అఖిల్ ట్విట్టర్ ద్వారా మంత్రి లోకేష్‌కు నవంబర్ 14న తెలియజేశారు. దీనికి స్పందించిన లోకేష్ ఈనెల 24న ఆమెను మస్కట్ నుంచి ఇండియాకు రప్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తనకు సహకారం అందించిన మంత్రి నారా లోకేష్‌కు, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఎంపి హరీష్ మాధుర్‌లతోపాటు, స్థానిక టిడిపి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు జక్కల ప్రసాద్‌బాబు, నిమ్మకాయల మూర్తి, వడ్లమూరి సతీస్, దున్నా సింహాద్రమ్మ, వనమాడి రాంబాబు, గుత్తాల రాంబాబు, గోవిందు, జగడం సతీష్, మావుళ్ళు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

సహకార సంఘాల బలోపేతానికి కార్యాచరణ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

రైతులకు మేలు కలిగేలా సహకార సంఘాలని బలోపేతం చేయడానికి కార్యచరణ చేద్దామని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆంధ్ర, తెలంగాణ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్‌టి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం గొల్లప్రోలు దివిశాల సహకార పరపతి సంఘంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘాల పనితీరు తెలుసుకునేందుకు ఉద్యోగులు రైతులతో సమావేశమై వారి అభిప్రాయాలు సేకరించి సంఘాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై నివేదిక ఇవ్వనట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలో 15 సొసైటీలను సందర్శించి సమావేశాల నిర్వహిస్తున్నామని, దీని ద్వారా 2 వేలమంది రైతులను కలిసేలా ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. సహకార అభివృద్ధి కమిటీలు ఎప్పటికప్పుడు సంఘాల పనితీరును సమీక్షించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటాయని చెప్పారు. ఈ సమావేశంలో సొసైటీ సిఇఒ ఆదిరెడ్డి సూరిబాబు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మల్లాడి ట్రస్ట్‌కు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్టు తరపున మార్షల్ ఆర్ట్స్, తైక్వాండో ఉచిత శిక్షణ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ట్రస్టు ప్రతినిధులు కలెక్టరేట్లో కలెక్టర్ షాన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత శిక్షణ అందచేస్తున్న ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడంతోపాటు వ్యక్తిగత వికాసాన్ని పెంపొందించడానికి ఇటువంటి శిక్షణ దోహదపడుతుందన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మార్షల్ ఆర్ట్స్ అధ్యక్షుడు రాయుడు శ్రీనివాసరావు, కోచ్ ప్రత్యూష, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

యువత వ్యాపార రంగంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

నిరుద్యోగ యువత వ్యాపార రంగంపై దృష్టి సారించడం ద్వారా అభివృద్ధి చెందాలని పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. స్థానిక దేవి మహల్ సెంటర్లో యానాంకు చెందిన కొప్పాడి సురేష్ ఏర్పాటు చేసిన బార్ బెకే టిక్కా బిర్యానీ హోటల్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. నిరుద్యోగ యువతీ, యువకులు మారుతున్న కాలానికి అనుగుణంగా చిరు వ్యాపారాలు ద్వారా పలువురికి ఉపాధి కల్పించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, కోరంగి మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీనరసింహరాజు, వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, వాసంశెట్టి శ్రీనివాస్, కామాడి మాతరాజు, మల్లాడి వరదరాజు, కొల్లు శ్రీనివాస్, కొల్లు వీరబాబు, సురేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని 33 కె వి రాజపుడి ఫీడర్ పరిధిలో చెట్లు నరికివేత, మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డిఇఇ వీరభద్రరావు తెలిపారు. మండలంలోని రాజపూడి, కొత్తూరు, మల్లిశాల, వెంగయమ్మాపురం, గోవిందపురం, కృష్ణాపురం, సీతారామపురం, జగ్గంపేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని కోరారు.

ఘనంగా వీర బాల దివస్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ సనపల సత్యనారాయణ అధ్యక్షతన వీర బాల దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయిలు ఎస్‌పి.సింగ్, చిత్రకళా ఉపాధ్యాయులు వీరాస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.



అన్నదానంలో పాల్గొన్న ప్రజలు

ఘనంగా అన్నదానం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంలో సత్తమ్మతల్లి ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి గురువారం పున్హ ప్రతిష్ట చేశారు. ఈ సంద్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్, సుంకవల్లి రమేష్, పాఠంశెట్టి సూర్యచంద్ర, ఎంపిటిసి సభ్యులు మద్దిపట్ల రామకృష్ణ, వెంపాటి రాజు పాల్గొన్నారు.

న్యూమోనియాపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - గొల్లప్రోలు

5 సంవత్సరాల లోపు చిన్నారుల్లో న్యూమోనియా గుర్తింపునకు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్.రాంకుమార్ తెలిపారు గురువారం గొల్లప్రోలు నల్లం అచ్చియమ్మ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య పర్యవేక్షకులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

గత ప్రభుత్వంలో నియమింపబడిన వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు టిడిపి అధినేత చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం వలంటీర్లకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, ఎన్నికల ముందు బలవంతంగా రాజీనామాలు చేసిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

పట్టణంలో మెప్మా అర్బన్ బజార్

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక మెప్మా కార్యాలయం వద్ద గురువారం మెప్మా అర్బన్ బజార్‌ను ప్రారంభించారు. మెప్మా అర్బన్ మార్కెట్ ప్రతినెల జరుగుతుందని పట్టణ మెప్మా సిఎంఎం కె.వెంకటలక్ష్మి తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన ఆహార ఉత్పత్తులు, సబ్బులు, పెనాయిల్ సెంట్లు, బ్లౌజులు, కాటన్ చీరలు, గాజులు వన్ గ్రామ్ గోల్డ్, మసాలా పొడి ప్యాకెట్లు తదితర ఉత్పత్తులు స్టాల్స్‌గా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఒలు శైలజ, ఎండి సల్మా, సిహెచ్.శ్రీవల్లి, ఒబి, ఆర్‌పిలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కెవివి.సత్యనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని సీతానగరం, గొల్లప్రోలు భూములకు సంబంధించిన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు ఇచ్చిన అర్జీలను తహశీల్దార్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సౌజన్య, మండల సర్వేయర్ కేదారేశ్వరరావు, విఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

31న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈనెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ప్రారంభమవుతుందని కమిషనర్ కెవిపద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో భాగంగా 2025- 26 బడ్జెట్‌పై చర్చిస్తారన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

వంగవీటి రంగాకు ఘన నివాళి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మరోతి శివగణేష్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీవత్సవాయి సత్యనారాయణబాబు, చంద్రమౌళి వెంకటరత్నం, యువకులు పాల్గొన్నారు.

వంట పాత్రల బహూకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి అవసరమైన వంట పాత్రలను గండేపల్లికి చెందిన దాత పసుమర్తి సావిత్రి బహుకరించారు. గురువారం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మికి వంట పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, ఆసాధులు, సిబ్బంది పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

తొండంగి మండలం పెరుమాళ్ళపురం గ్రామంలో క్రిస్మస్ ముందు రోజు క్రైస్తవ సభ నిర్వహణపై దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సంఘాల పెద్దలు కోరారు. గురువారం కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ సొసైటీ అధ్యక్షులు జేమ్స్ కొమ్ముపట్ల మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రైస్తవులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్రైస్తవులపై భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. ఒపిసిస్ మినిస్ట్రీస్ అధినేత హానిజాన్సన్ మాట్లాడుతూ తుని మండలం పెరుమాళ్ళ పురం ఫాస్టర్ శాంతి రాజపై దాడికి పాల్పడి, క్రైస్తవులను భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.బాబు, సాల్మాన్ రాజ, బి.అబ్రాహాం, శాంతి రాజ తదితరులు పాల్గొన్నారు.